సమన్యాయం సామాజిక న్యాయం పాటించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : సమగ్ర కుల గణన ఆధారంగా జనాభా ప్రతి పాదికగా ఆయా సామాజిక వర్గాల వారికి విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజ కీయ అవకాశాలలో 'సమన్యాయం-సామాజిక న్యాయం' పాటించాలని సోషల్ జస్టిస్ ఫోరం అధ్యక్షులు తులసి రామ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నగరంలోని ఆత్మకూరు బాపూజీ విద్యాలయంలో సమన్యాయం సామాజిక న్యాయం పాటించాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మీడియాతో మాట్లాడుతూ ఎవరెంతో వారికంత అనే ప్రతి పాదికగా సామాజిక న్యాయం చేయాలన్నారు. సమన్యాయం సామాజిక న్యాయం అనే అంశాలను, టీడీపీ, వైసీపీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు వారి మేనిఫెస్టోలో చేర్చాలని తులసి రామ్ యాదవ్ కోరారు. మహిళ సాధికారిత సాధిం చాలంటే మహిళలకు విద్య, ఉద్యోగాలలో కూడా 50 శాతం రిజర్వే షన్లు కల్పించాలన్నారు. నామినేటెడ్ పోస్టులలోను, నామినేటెడ్ వర్క్‌ల లోను, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలలోను, గ్రామ, వార్డు వలం టీర్ల నియామకాలలోను, స్థానిక సంస్థల ఎన్నికలలోను మహిళలకి 50 శాతం కల్పించాల్సి ఉందన్నారు. కౌలు రైతులకు రైతు భరోసా పథకాన్ని వర్తింపచేసే క్రమంలో కులవివక్షను విడనాడాలన్నారు. స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లలో కూడా ఏబీసీడీ వర్గీకరణ తీసుకురావడం ద్వారా సంపూర్ణ బీసీ సాధికారితకు కృషి చేయాలని తులసి రామ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

టీడీపీతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-మంగళగిరి : భవిష్యత్‌కు గ్యారెంటీ టీడీపీతోనే సాధ్యమని మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు అన్నారు. మంగళగిరి పట్టణంలోని 10, 11, 12, 13, 14, 16 వార్డులలో శనివారం సాయంత్రం పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. టీడీపీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని విషయాలను నాయకులు ఇంటింటికి వెళ్లి వివరించారు. ప్రజలకు భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను అందజేశారు. దామర్ల రాజు మాట్లాడుతూ రాష్ట్రానికి పూర్వవైభవం చంద్రబాబు నాయుడు పాలనతోనే సాధ్యమన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని విమర్శించారు. వైసీపీ పాలనలో అన్నిరంగాలు కుదేలయ్యాయన్నారు. వైసీపీ పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంక బాలాజీ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

41వ రోజు అంగన్వాడీ కార్యకర్తల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-తెనాలి : అంగన్వాడీలు నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్న నాయకుల ఆరోగ్యం పట్ల ఆయాలు టీచర్స్ ఆందోళన చెందారు. ప్రభుత్వంకు ఇప్పటికి చలనం లేనందుకు బాధను వ్యక్తం చేశారు. హాస్పటల్‌లో ఉన్న తమ నాయకుల ఆరోగ్యం కుదుటపడాలని ఆశా భావం వ్యక్తం చేశారు. దీక్షలోవున్న నాయకుల సాక్షిగా వారి ప్రాణ త్యాగాన్ని గుర్తు చేసుకొని శిబిరంలో ప్రతిజ్ఞ చేశారు. బారులు తీరి కుడిచేతిని ముందుకు చాచి పిడికిలి బిగించి బొందిలో ప్రాణం ఉన్నంత వరకు యూనియన్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఎటువంటి నిర్బంధాలకు, ఒత్తిడులకు లొంగేది లేదని తమ హక్కులు సాధించుకునే వరకు పోరాడతామన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ కుమారి, అనూరాధ, పావని, జానకి, జయలక్ష్మి, సిఐటియూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఐటీఏ క్యాలెండర్, గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు : ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోషియేషన్ (ఏఐఐటీఏ) ఉర్దూ ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా వారి 2024 సంవత్సర క్యాలెండర్, గోడ పత్రికను ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం వారి కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర కీలకమైనదని అన్నారు. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయుడు దోహదం చేయాలని, ఉపాధ్యాయ సంఘాలు బోధనలో వినూత్న పద్ధతులపై శిక్షణ ఇచ్చి ఉపాధ్యాయులకు సహాయకారిగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థి, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల తోడ్పాటుతో పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఏఐఐటీఏ గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నజీర్, సాలార్ బేగ్, ఉపాధ్యాయులు జబీవుల్లా, హఫీజ్ పాల్గొన్నారు.

వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: అధికార దర్పంతో, డబ్బుతో ఎన్నికల్లో గెలవాలనుకుం టున్న వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) హెచ్చరించారు. ఆదివారం స్థానిక గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లతో కోవెలమూడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అధికార వైసీపీ ప్రజల మనసును గెలవలేక, ఎక్కడికక్కడ దోపిడీకి పాల్పడిన వైసీపీ ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పక్క నియోజకవర్గాలకు పంపిస్తే వారు సచ్చీలురు అవుతారా అని ప్రశ్నించారు. రాబోయే ఓటర్ల జాబితాను ప్రతి ఒక్కరు నిశితంగా పరిశీలించాలన్నారు. దొంగ ఓట్లను అధికంగా చేర్చి, దొడ్డి దారిని గెలవాలనుకుంటున్నారని ప్రజా ఆగ్రహం ముందు మీ ఆటలు సాగవన్నారు. సమావేశంలో అన్ని డివిజన్ల అధ్యక్షులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సాధ్యం

విశాలాంధ్ర-గుంటూరు : పోషక ఆహారంతోనే మంచి ఆరోగ్యం సాధ్యమని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వెంకటేష్ పులివర్తి పేర్కొన్నారు. స్థానిక అరండల్‌పేటలో ఉన్న అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం ఆరోగ్య సభ జరిగింది. ఈ ఆరోగ్య సభకు టీవీ సాయిరాం అధ్యక్షత వహించారు. డాక్టర్ వెంకటేష్ పులివర్తి మాట్లాడుతూ అన్ని అనారోగ్య సమస్యలకు మనం తీసుకునే ఆహారమే ముఖ్య కారణమని అన్నారు. నేటి ఆధునిక కాలంలో మానవునికి శారీరక శ్రమ లేకపోవడం శారీరక శ్రమ లేకుండా అమితంగా ఆహారం తీసుకో వడం వలన అనారోగ్యం బారినపడుతున్నారని చెప్పారు. అదనంగా తీసుకున్న ఆహారం శరీరంలో కొవ్వులా చేరి చాలా అనారోగ్య సమస్యలకు దారితీస్తుందన్నారు. శ్రమకు తగిన ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని అన్నారు. దంత వైద్య నిపుణులు డాక్టర్ ప్రత్యూష కొండా మాట్లాడుతూ నేడు అత్యధికంగా దంతాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. చిన్న చిన్న దంత సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలన అవి పెద్ద సమస్యలుగా మారి ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఏ అనారోగ్య సమస్య వచ్చిన అది నోటి ద్వారానే వస్తుందన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలని సూచించారు. ఆరోగ్య సభలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, హోమియో వైద్య నిపుణులు డాక్టర్ కోటపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీ దీక్షలు

విశాలాంధ్ర-తాడికొండ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాడికొండ పోలీస్ స్టేషన్ సమీపంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న నిరాహార దీక్ష ఆదివారానికి 41వ రోజుకు చేరింది. తమ వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేయకుండా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పలు రూపాలలో ఆందోళనలు కొనసాగించిన ప్రభుత్వం స్పందించటం లేదని మండిపడ్డారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఐటీయూ నాయకులు యడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు పాల్గొన్నారు.

లెనిన్ ఆశయసాధనకు కృషి చేయాలి

- ముప్పాళ్ల, జంగాల పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు : సోషలిస్టు రాజ్య స్థాపకుడు లెనిన్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వర రావు, కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు. లెనిన్ శత వర్ధంతి సభ సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో గుంటూరు మల్లయ్య లింగంభవన్‌లో ఆదివారం జరిగింది. లెనిన్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన సభలో ముప్పాళ్ల నాగేశ్వరరావు, జంగాల అజయ్ కుమార్‌లు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ వ్యవస్థను స్థాపించడంలో లెనిన్ మహాశయుడు చేసిన కృషి ఎనలేనిదన్నారు. సోషలిస్టు రాజ్య స్థాపన ద్వారా సామ్రాజ్యవాద దేశాల వెన్నులో వణుకు పుట్టించాడన్నారు. లెనిన్ రచనలను ప్రతిఒక్కరూ అధ్యయనం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. లెనిన్ ఆశయ సాధనలో భాగంగా దేశంలో ప్రజాస్వామ్యానికి పాతరవేస్తున్న మోదీ పాలనకు చరమగీతం పాడాలన్నారు. మోదీ అధికారం చేపట్టిన నాటి నుంచి ఒకపక్క మత ఉన్మాదాన్ని పెంచి పోషిస్తూ, మరొపక్క దేశ ఆర్థిక, పారిశ్రామిక రంగాలను అదానీ, అంబానీల చేతుల్లో పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా దేశంలో నిరుద్యోగ శాతాన్ని పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన పరిశ్రమల నిర్మాణం చేపట్టకపోగా ఉన్న పరిశ్రమలను మూత వేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీల మద్దతుతో దేశంలో బీజేపీకి బలమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అన్నారు. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టులు పోరాటాలు చేయడమే కాదని, సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. లెనిన్ అందించిన స్ఫూర్తితో ఈ ప్రజావ్యతిరేక ప్రభుత్వాలపై మరింత పదునైన పోరాటాలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నగర కమిటీ సభ్యులు జి.సురేష్ బాబు, రావుల అంజిబాబు, చల్లా మరియదాసు, సమితి సభ్యులు నూతలపాటి వెంకటేశ్వరరావు, జంగాల చైతన్య, రాగల వెంకటేశ్వరరావు, జగన్నాథం, మొహిద్దిన్, విరిగినేని వెంకటేశ్వరరావు, రాగం నాగరాజు, సిహెచ్ శ్రీనివాసరావు, వేగయ్య, రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రంగారెడ్డి, శివాజీ, నాయకులు విఠల్ రెడ్డి, హనుమంతరావు, కాబోతు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లెనిన్ వర్ధంతి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: ప్రప్రథమ సోషలిస్ట్ రాజ్య స్థాపకులు కామ్రేడ్ విఐ లెనిన్ శత వర్ధంతి కార్యక్రమం ప్రత్తిపాడు నియోజకవర్గ సీపీఐ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రసంగించారు. కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి మామిడి అంకమ్మరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి ఆదేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జి, ఏఐటీయూసీ నాయకులు సిద్ధి రవి, మేడా తాతారావు, భవన నిర్మాణ సహాయ కార్యదర్శి నాగిరెడ్డి, మండల సహాయ కార్యదర్శి సాయి, వెంకట్రావు, వడ్డే భాస్కర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పెదకాకాని: పెదకాకాని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో ప్రపంచ కమ్యూనిస్టు విప్లవ యోధుడు విఐ లెనిన్ 100వ వర్ధంతి సందర్భంగా పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రెంటాల కుమారి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ 1920 రష్యా విప్లవాన్ని ఆదర్శంగా తీసుకొని భారతదేశంలో కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి కార్మికులందరినీ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనే విధంగా భారత కమ్యూనిస్టు పార్టీ యోధులు వ్యూహరచన చేసి స్వాతంత్ర్యం సాధించేంత వరకు పోరాటం కొనసాగించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి లింగారావు, ఆర్ మోజేష్బాబు, గంగదేవి, మేరీగ నాగలక్ష్మి , ఎన్ సత్యనారాయణ, కే వెంకటేశ్వరరావు, బి దావూద్ ఆంజనేయులు, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

26న మోటార్ సైకిల్, ట్రాక్టర్ ర్యాలీలను జయప్రదం చేయండి

- రైతు సంఘాలు, కార్మిక సంఘాలు పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విదానాలను నిరసిస్తూ ఈ నెల 26 తేదీన గుంటూరులో జరిగే మోటార్ సైకిల్, ట్రాక్టర్ ర్యాలీలను జయప్రదం చేయాలని రైతు సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం రైతు సంఘాల, కార్మిక సంఘాల సమావేశం స్థానిక బ్రాడీపేటలోని పియల్ రావు భవన్లో జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్, ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, జాతీయ రైతు కూలీ సంఘం నాయకులు వేల్పూరి నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, కిసాన్ ఫెడరేషన్ నాయకులు కాల్వ శ్రీధర్ రావు, రాష్ట్ర రైతుకూలీ సంఘం నాయకులు యు. గనిరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు వ్యవసాయ చట్టాలను రైతు సంఘాల ఉద్యమంతో రద్దు చేసుకున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దొడ్డిదారిలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలు కు అప్ప చెప్పే దాంట్లో భాగంగా రకరకాల చట్టాలు తీసుకొచ్చి వ్యవసాయాన్ని దివాలా తీస్తున్నారు అన్నారు. దేశంలో ఇప్పటివరకు 1,50,000 మంది సాగు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు అడ్డుగా ఉన్న చట్టాలను రద్దుపరిచి అంబానీ, అధానీలకు అప్పజెప్పే విధంగా నూతన చట్టాలను పార్లమెంట్లో తీసుకురావడం జరిగిందన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసుల మేరకు రెట్టింపు ఆదాయం 50 శాతం వచ్చేలా చేస్తానని ఆమె ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోగా 50 శాతం అప్పులపాలయ్యే విధంగా చేస్తున్నారన్నారు. కార్మికులు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చి కార్మిక హక్కులు హరిస్తున్నారన్నారు. దేశంలో 5 లక్షల పైగా చిన్న పెద్ద కంపెనీలో మూతపడేలా చేశారన్నారు. ఉపాధి హామీ పథకంలో కేంద్ర బడ్జెట్లో కుదించారు. ఆహార భద్రత చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వంకు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం భూ హక్కుల చట్టాన్ని తీసుకొచ్చి దీని ద్వారా రైతులకు, స్థలాలు ఉన్న ప్రజలకు నష్టం కలిగించేలా ఈ జీవోలో పొందుపరిచారు. దీని వలన గజం స్థలం దగ్గర నుంచి సాగు చేసుకున్న రైతుల వరకు నష్టపోయే ప్రమాదం ఉన్నదన్నారు. ఈ పరిస్థితులను మార్పు కోరుతూ దేశవ్యాప్తంగా జనవరి 26వ తేదీన ట్రాక్టర్, మోటార్ సైకిల్ ర్యాలీలు అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

బీజేపీ పథకాలను వైసీపీ పథకాలుగా మార్చిన సీఎం జగన్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా దేశంలో వివిధ రాష్ట్రాలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ప్రధాని మోడిదేనని బిజెపి ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు హనుమాన్ నరేంద్రకుమార్ కొనియాడారు. మండల కేంద్రమైన ఫిరంగిపురంలో పార్టీ మండల సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హనుమాన్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ మండలంలోని నాయకులు ఐక్యంగా పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. జిల్లాలో తాడికొండ నియోజకవర్గంలో ఫిరంగిపురం మండలంలో అత్యధికంగా పార్టీ నాయకులు పనిచేయడం విశేషమన్నారు. జిల్లాలో ఫిరంగిపురం మండలం నాయకులకు గుర్తింపు ఉందని గుర్తు చేశారు. ఇటీవల మండలంలో జరిగిన వికసిత్ భారత్ కార్యక్రమాల్లో బిజెపి నాయకులు పాల్గొని పథకాలను పరిశీలిస్తే కేంద్ర పథకాలకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పొటోలు పెట్టి వైసీపీ పథకాలుగా ప్రజలకు చూపించడం దారుణంపై వైసీపి పాలన తీరుపై కేంద్ర ప్రభుత్వం దృష్టి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఉప్పలపాటి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ గౌడ్, పార్లమెంట్ సభ్యులు బీమనేని చంద్రశేఖర్, నియోజక కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య, నేరేళ్ళ శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సింగు గ్రూప్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసరాలు పంపిణీ



విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక అరండల్‌పేటలో ఉన్న ప్రముఖ వ్యాపార సంస్థ సింగు గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వారు తమ సంస్థ 14వ వార్షికోత్సవం సందర్భంగా సమాజిక సేవ కార్యక్రమాలలో భాగంగా స్థానిక బ్రాడీపేటలోని శ్రీ షిరిడీ సాయి దీనజన సేవ సమితి (అంధ, వికలాంగుల పాఠశాల) వారికి బియ్యము, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా సింగు గ్రూప్ అధినేత సింగు రత్న కిషోర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తాము ఇటువంటి సామజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. విద్యార్థులు కూడా భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరిన తరువాత ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని, మన ఉన్నతికి కారణమయనవరిని మరువరాదని అన్నారు. అర్హులైన వారికి తమ సంస్థ ద్వారా ఉద్యోగాలు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, కంపెనీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇస్కఫ్ ఆధ్వర్యంలో లెనిన్ శతవర్ధంతి

విశాలాంధ్ర-తెనాలి : శ్రామికవర్గ విప్లవనేత, కార్మిక, కర్షకవర్గ రాజ్య స్థాపనకు జరిగిన విప్లవానికి నాయకత్వం వహించి నడిపిన ప్రపంచనేత వి.ఐ.లెనిన్ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని ప్రముఖ జాతీయ హరికథా భాగవతారిణి బెజ్జంకి నాగమణి విప్లవ జోహార్లర్పించారు. తెనాలి గాంధీనగర్‌లో బొల్లిముంత ఫౌండేషన్ హాలులో ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కో-ఆప రేషన్ అండ్ ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్ (ఇస్కఫ్) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ప్రపంచ మహానేత వి.ఐ.లెనిన్ శత వర్ధంతి సభకు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. యాంకర్, ఇస్కఫ్ జిల్లా నాయకురాలు శ్రీదేవి లెనిన్ జీవిత విశేషాలను వివరించారు. సభలో జర్నలిస్టులు బొల్లిముంత కృష్ణ, మార్కండేయులు, తుంగా బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ శత వర్ధంతి సభ

విశాలాంధ్ర-మంగళగిరి : సోషలిజం సాధకులు విప్లవోద్యమ నేత వీఐ లెనిన్ శత వర్ధంతి మంగళగిరి నగరంలోని శ్రీ మార్కండేయ పద్మశాలీయ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చేనేత వృత్తిదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టా హేమ సుందర్, ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణలు మాట్లాడుతూ ప్రపంచ శ్రామిక ప్రజల నాయకుడిగా పెట్టుబడిదారీ విధానాలపై అస్త్రాలు సంధించి శ్రామిక రాజ్య స్థాపన లక్ష్యంగా సోషలిజం కోసం లెనిన్ కృషి చేశారని తెలిపారు. కార్మిక శ్రామికవర్గ పక్షపాతిగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం లెనిన్ చూపిన బాట నేటితరం కమ్యూని స్టులకు ఆదర్శప్రాయమని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి జింక చలపతి, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట దుర్గారావు, గౌహర జానీ తదితరులు పాల్గొన్నారు.

మార్క్సు సిద్ధాంతానికి ఊపిరిపోసిన లెనిన్

విశాలాంధ్ర-తెనాలి : ప్రపంచ వ్యాప్తంగా ప్రజలను తాడిత పీడిత ప్రజలను రాజకీయ పార్టీలను ప్రభావితం చేసి కమ్యూనిస్టులుగా తీర్చిన ఘనత వి.ఐ.లెనిన్ అని తెనాలి నియోజకవర్గ సీపీఐ కార్య దర్శి చెరుకుమల్లి సింగారావు నివాళులర్పించారు. సీపీఐ తెనాలి నియోజకవర్గం ఆధ్వర్యంలో గాంధీనగర్ సీపీఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన లెనిన్ శతవర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. సభకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి, గుంటూరు జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. సింగారావు తన ప్రసంగంలో సమా జాన్ని వర్గరహిత సమాజంగా మార్చేందుకు కృషి చేసిన ఘనత లేనిన్‌దేనన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతం ఆధారంగా విప్లవాన్ని విజయవంతం చేయడంలో లెనిన్ తన మేధా శక్తినంతటిని ఉపయోగించారన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి సీపీఐ సభ్యులు ముందుకు సాగాలన్నారు. సభలో ఉపాధ్యాయ నాయకులు కె.బెనహర్, కొల్లిపర సీపీఐ కార్యదర్శి తుంగా బాలస్వామి, దేవి, పార్టీ కార్యకర్తలు పాల్గొ న్నారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బీసీలను అణచివేతకు గురిచేస్తున్న వైసీపీ

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీలకు అన్ని విధాలా తీరని అన్యాయం జరిగిందని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. ఆదివారం తాడేపల్లి స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ బీసీ కులాలకు అన్ని రంగాల్లో సమున్నతమైన స్థానం కల్పించిందని తద్వారా బీసీల పార్టీగా గుర్తింపు పొందిందన్నారు. వైసీపీ మాత్రం బీసీలను అణిచివేస్తూ వారిని అన్ని విధాలుగా అణగదొక్కుతోందన్నారు. జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ అన్ని విధాలుగా హింసిస్తోందన్నారు. బీసీ కులాలన్నీ దీనిని గమనిస్తున్నాయని, రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. బీసీ ప్రగతి టీడీపీతోనే సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. తెలుగు రైతు నియోజకవర్గ రైతు సంఘ ఉపాధ్యక్షులు బుర్రముక్కు శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు కేళి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

గురుభక్తిని చాటిన పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాలలో 1969-74 సంవత్సరంలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఎస్వీఎన్ కాలనీ వెంకటేష్ గ్రాండ్ సమావేశ మందిరంలో సందడి చేశారు. 50 సంవత్సరాలు క్రితం తాము చదువుకున్న రోజులను గుర్తుచేసుకొని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమ రూపశిల్పి జన చైతన్య హౌసింగ్ డైరెక్టర్ మాదల రత్నగిరి బాబు మాట్లాడుతూ తమ గురుదేవులు నేర్పిన విద్యా బుద్ధులతో వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, బ్యాంకర్లు వివిధ హోదాలలో పనిచేసి కుటుంబాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకున్నామని తెలియజేశారు. గురుదేవులు రామమోహన్ రావు, కొరటాల ఇందిరా దేవి దంపతులు, గింజుపల్లి వరప్రసాదరావు, మందడపు పున్నయ్యలను పూలమాలలు, నూతన వస్త్రాలతో జ్ఞాపికలతో గురు పాద పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు కోట బుల్లి కుమార్, చెన్నుపాటి వెంకటేశ్వరరావు, థామస్ చౌదరి, పాల్గొన్నారు.

వైసీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులుగా మేకా అంజిరెడ్డి

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం వైసీపీ ఎంటీఎంసీ అధ్యక్షులు దొంతి రెడ్డి వేమారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ తాడేపల్లి పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ వైసీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులుగా మేకా అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎండీ గోరెబాబు, గౌరవాధ్యక్షులుగా సింకా గంగాధరరావును నూతనంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. జనరల్ ఎలక్షన్స్ అయ్యేంతవరకు ఈ బాడీ నడుస్తుందని అన్నారు. మిగతా బాడీని కూడా ముగ్గురు కలిసి ఏర్పాటు చేసుకుంటారని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అంజిరెడ్డి, గోరేబాబు, గంగాధర్ రావులు మాట్లాడుతూ బాధ్యతలు అప్పగించిన పార్టీకి, వేమారెడ్డికి, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ తాడేపల్లి మండల రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్య, బాజీ గంగాధర్ రావు, కృష్ణమూర్తి, దర్శి విజయశ్రీ, స్నేహ సంధ్య, మాచర్ల అబ్బు, దొంతి రెడ్డి రామకృష్ణారెడ్డి, కళ్ళం సంజీవరెడ్డి, మంద్రు మనోహర్, శ్రీనివాసరాజు, తాతారావు, నాని, రోడ్డ ఎలీషా, మధు, గోగుల శ్రీను, సీత, అంజిబాబు, ఎండీ సర్దార్, దర్శి రమేష్, యు.కళ్యాణ్, బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

మీ కుటుంబ సభ్యురాలిగా ఉంటా : మంత్రి రజని

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని ప్రజలకు వారి సొంత కుటుంబ సభ్యురాలిగా తాను ఉంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 3వ డివిజన్ బోరింగుపంపు సెంటర్ నుంచి ఆదివారం 'మనతో మన రజినమ్మ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు జనం గెలుపు అని అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని జగనన్న తనకు ఇవ్వటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు తాను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతానని చెప్పారు. గుంటూరు నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని, గుంటూరు నగరం విద్య, వైద్యం రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభివృద్దే ధ్యేయంగా జగనన్న పరిపాలన కొనసాగుతోందని, వచ్చే ఎన్నికల్లో మరోసారి జగనన్నకు ప్రజలు పట్టం కట్టబోతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగించారని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ అందుగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే ఆర్కే

విశాలాంధ్ర-మంగళగిరి : విజయవాడలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలుగా ఎం.షర్మిల ఆది వారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకుని కాంగ్రెస్‌లో చేరారు. ఆళ్ల రామకృష్ణారెడ్డి మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2014 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసి, ప్రస్తుతం మంగళగిరి వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవిపై 12 ఓట్లతో విజయం సాధించారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై మంగళగిరి నుంచి పోటీ చేసి ఐదు వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దీంతో ఆళ్ల రామకృష్ణారెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లభించింది. 2019 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మంగళగిరిలో జరిగిన జగన్‌మోహన్ రెడ్డి సభలో మాట్లాడుతూ ఇక్కడ నుంచి ఆర్కేను గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానని వాగ్దానం చేశారు. ఆ వాగ్దానాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నిలుపుకోలేకపోయారు. అప్పటినుంచే అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి 2023 డిసెంబర్ 12వ తేదీన వైసీపీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత వైఎస్ కుటుంబానికి అత్యంత భక్తుడునని, షర్మిలమ్మ వెంటే తాను నడుస్తానని మీడియాకు తెలియజేశారు. ఆ ప్రకారమే ఆదివారం ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలుగా షర్మిల బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆమె సమక్షంలోనే కాంగ్రెస్‌లో చేరారు.

కోడికత్తి కేసు, వివేకానందరెడ్డి హత్య కేసులను అడ్డుపెట్టుకొనే అధికారంలోకి వచ్చిన సీఎం

+ జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కోడికత్తి కేసు, వివేకానందరెడ్డి హత్య కేసులను అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేడు దళితులను, బడుగు బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అన్నాబత్తుని జయలక్ష్మి ఆరోపించారు. ఆదివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావే శంలో ఆమె మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా వున్నప్పుడు ఆడిన హైడ్రామాలలో భాగంగానే అధికారంలోకి వచ్చిన సంగతి మర్చిపోయావా అని విమర్శించారు. దళిత యువకుడిని 5సంవత్సరాలు జైలు పాలు చేసి అతని జీవితం నాశనం చేశారన్నారు. రాష్ట్రంలో దళిత మహిళ మానాలకు విలువలేకుండా దారుణ ఘటనలకు పాల్పడుతున్న వారికి సహకరించి వారికే అండగా వుంటూ దుర్మార్గపు పాలనకు తెరలేపిన ఘనుడని, త్వరలోనే జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టేవరకు ప్రజలు ఊరు కోరని హెచ్చరించారు. కార్యక్రమంలో షేక్ రిజ్వానా, పూల విజయ లక్ష్మి, దాసరి జ్యోతి, ముప్వ శైలజ, గుడిపూడి షేక్ నషీద తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలోనే యాదవులకు ఉన్నత స్థానం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైసీపీ పాలనలో యాదవులకు అన్యాయం జరిగిందంటూ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి వ్యాఖ్యాని ంచడం సమంజసం కాదని, యాదవులకు ఎక్కడ అన్యాయం జరిగిం దో ఆయన సమాధానం చెప్పా లని గుంటూరు మార్కెట్ యార్డు (మిర్చియార్డు) చైర్మన్ నిమ్మకాయల రాజ నారాయణ అన్నారు. ఆదివారం మిర్చి యార్డులో ఆయన చాంబర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాజ నారాయణ మాట్లాడుతూ జంగా కృష్ణ మూర్తికి సీఎం జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా అన్ని విధాలుగా అండగా ఉన్నారని స్పష్టం చేశారు. జంగాకు ఎమైనా అన్యాయం జరిగితే ఆయన సీటు విషయంలోనే మాట్లాడాలి కానీ యాదవులను అన్యాయం జరగిందంటూ మాట్లాడటం సమంజసం కాదన్నారు. వివిధ పదవులను అనుభవించిన ఆయన యాదవులకు ఏమి చేశారో సమాధానం చెప్పాలన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తెనాలి వారి తరుపున బ్రాంచ్ మేనేజర్ గారి సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియ చేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని గుంటూరు జిల్లా , మంగళగిరి టౌన్, డోర్ నెం:11-110 కాపురస్తుడు బియ్యపు బండియ్య గారు , ది.20-10-2022,న దఖలు దస్తావేజునెం14974/2022,యస్.ఆర్.ఓ.మంగళగిరి ద్వారా రిజిస్టర్ పొంది వున్నారు. అట్టి ఆస్తిపై నా క్లయింట్ వారి వద్ద నుంచి ఋణ సౌకర్యంను అభ్యర్థించగా, నా క్లయింట్ మంజూరు చేసివున్నారు. కావున షెడ్యూలు ఆస్తిపైఎవరికైనా ఏవిధమైన అభ్యంతరం వగైరాలు వున్న యెడల నాకు గాని, నా క్లయింట్ గాని ఈ ప్రకటన వెలువడిన తేది నుండి వారం రోజులు లోగా లిఖిత పూర్వకంగా వ్రాతపూర్వకమైన ఆధారాలతో క్రింద చిరునామాకు సంప్రదించవలెను. గడువు తదుపరి వచ్చిన అభ్యంతరములు నా క్లయింట్‌ను బైండుచేయజాలవు మరియు నిర్వివాద, నిష్పేచీ ఆస్తిగా భావించబడును.

షెడ్యూలు: గుంటూరు డి॥, మంగళగిరి సబ్.డి॥, మంగళగిరి మున్సిపల్ ఏరియాలో చేరిన మంగళగిరి రెవిన్యూ గ్రామం తాలూకు సర్వే నంబర్ 111-1ఎ1 మింజుమలే మంగళగిరి మున్సిపల్ డోర్ నెంబర్ 11-110, అసెస్మెంట్ నెంబర్ 1023010886 చ.గ.127-87లలో పడమర వైపు చ.గ 43లలో గల సిమెంటు రేకుల ఇల్లు వగైరాలు గల స్థలమునకు హద్దులు:తూర్పు: బియ్యపు యాకోబు గారికి ఆస్తి హద్దు, అ26-9లు, దక్షిణం:మిక్కిలి సుబ్బారావు గారి ఆస్తి. అ.13-2లు, పడమర: కంచర్ల నాగేంద్రం గారి ఆస్తి. అ.32-2లు, ఉత్తరం: మున్సిపల్ బజారు,అ13-2లు.

K.Geetha Madhavi, Advocate,
D.No:1-8-2, Pulipakavari Veedhi,Nazar Pet,
Tenali, Guntur Dt.,Cell: 9490343121

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మంగళగిరి నందు

ఓ.యస్. నెం. 14/2019

బిట్వీన్ :

గద్దం వేణుగోపాల్ - వాది

And

మిట్టిసీల అన్నమ్మ మరియు ఇతరులు - ప్రతివాదులు

టు:

డి2 : ప్రతివాది : మిట్టిసీల విజయేంద్రరావు తండ్రి: రామకోటి, వెంకట పాలెం గ్రామము తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.

డి3 : మిట్టిసీల బాబురావు, తండ్రి: రామకోటి, వెంకట పాలెం గ్రామము తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.

డి7 : మిట్టిసీల జయపాల్, తండ్రి: మోజెస్, డోర్.నెం. 1-168, వెంకట పాలెం గ్రామము తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.

డి8 : మిట్టిసీల సాల్మన్‌రాజు, తండ్రి: మోజెస్, డోర్.నెం. 1-168, వెంకట పాలెం గ్రామము తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.

పై నంబరు దావాను, పై తెలిపిన మీ నలుగురు మరియు ఇతరులపై, షెడ్యూలు ఆస్తి గురించి, పై తెలిపిన వాది దావా పరిహారము కొరకు, దావా దాఖలు చేసి దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుంచి సమన్లు అనేక సార్లు పంపగా మీరు సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచుండగా, శ్రీ కోర్టు వారు ఈ పేపరు ద్వారా మీకు తెలియ చేయమని ది.27-02-2024 కు వాయిదా యిచ్చియున్నారు. కావున ది.27-02-2024 న పై తెలిపిన కోర్టునందు ఉదయం గం.10.30 ని. లకు మీ నలుగురు ది. 27-02-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు స్వయముగా గాని లేదా మీ ప్లీడరు ద్వారా గాని పై తెలిపిన కోర్టు నందు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియచేయగలరు. లేనియెడల పై కేసును మీ వరోక్షమున తీర్మానించేదరని తెలియచేయటమైనది.

వాయిదా : 27-02-2024

పొట్లూరి శరత్‌చంద్రప్రసాద్
పిటిషనర్ తరపు న్యాయవాది
సెల్ నెం. 98482 63836

మంగళగిరి : తేది : 20-01-2024

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

సమ సమాజ స్థాపనకై, లెనిన్ పోరాటం

- మారుతి వరప్రసాద్ సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర-వినుకొండ : ధనికులు పేదలు అనే వ్యత్యాసాలు లేని కులమత వర్గ రహిత సమ సమాజ స్థాపన కోసం పాటుబడి శ్రామిక జన సామ్రాజ్యాన్ని స్థాపించిన మహోన్నత నేత కామ్రేడ్ లెనిన్ అని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. ఆదివారం నాడు స్థానిక శివయ్య భవన్‌లో వి.ఐ లెనిన్ 100వ వర్ధంతి సందర్భంగా సీపీఐ వినుకొండ నియోజక వర్గ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కలియుగ స్వర్గధామంగా వెలుగొందిన కమ్యూనిస్టు రష్యాకు అధినేతగా మార్క్సిజమే మానవాళికి నిజమైన ప్రత్యామ్నాయమని రష్యాలో శ్రామిక జన సౌరభాన్ని సృష్టించి మార్క్సిజాన్ని లెనినిజంగా అమలుపరిచి కష్టజీవులు శ్రామిక ప్రజల శాంతి సౌఖ్యాల జీవనం కోసం పాటుపడిన మహోన్నతుడు కామ్రేడ్ లెనిన్ అని అన్నారు.

ఈనాడు పెట్టుబడిదారీ ప్రపంచంలో అనేక ఒడిదుడు కులు చోటు చేసుకుంటున్నాయని బడా పెట్టుబడిదారీ అయిన అమెరికా లాంటి సామ్రాజ్యవాద దేశాల్లో ఆర్థిక మాంద్యం ఏర్పడి తలలు పట్టుకున్న నేతలు సైతం మార్క్సిజాన్ని అధ్య యనం చేశారన్నారు. ప్రపంచ మానవాళి శాంతియుత సహజీవనం కోసం కుల మతాల కతీతంగా కష్టజీవులకు రెక్కలు ముక్కలుగా చేసుకునే శ్రమజీవులకు తగ్గ ఫలితం కోసం పోరుబాటయే సరి యైన మార్గమని నిర్ణయించిన కమ్యూనిజం కోసం ప్రపంచం ఎదురు చూస్తోందని మనదేశంలో మతోన్మాద కులోన్మాద విధానాలు పెచ్చరిల్లిపోతున్నాయని అందుకనే భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ దోపిడీ లేని వ్యవస్థ కోసం కష్టానికి తగిన ఫలితం కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరికి భారత కమ్యూనిస్టు పార్టీ బాసటగా ఉంటుందని సమ సమాజ స్థాపన కోసం ప్రజాస్వామ్యం రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకొనుటకు కలిసి వచ్చే లౌకిక రాజకీయ పార్టీలతో కలిసి పోరుబాటలో పయనిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్య దర్శి బూదాల శ్రీనివాసరావు, వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్ బాబు, నూజెండ్ల మండల కార్యదర్శి ఏ. పవన్ కుమార్, ఏఐవైఎఫ్ కార్యకర్తలు ఓర్సు శ్రీకాంత్ బత్తుల వెంకటేష్ జాను కే. మల్లికార్జున పొట్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గ సీపీఐ కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఈ నెల 22వ తేదీన పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యవర్గ సమావేశం పెదకూరపాడు మండల పరిధిలోని 75 తాళ్లూరు సిహెచ్ ప్రసాద్ సీపీఐ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ సీపీఐ కార్యవర్గ సభ్యులు చల్లపల్లి పానయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి ఖైరాపట్నం రామకృష్ణ, నియోజవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు హాజరవుతున్నట్లు పానయ్య తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొనాలని తెలిపారు.

వంతెనకు నిధులు మంజూరు చేయిస్తా

విశాలాంధ్ర-రెంటచింతల: గోలి సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు కూలిన వంతెన స్థానంలో కొత్తది నిర్మించేందుకు నిధులు మంజూరు చేయిస్తానని మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం గోలికి చెందిన పురంశెట్టి సత్యనారాయణ గృహంలో జరిగిన వేడుకలలో పాల్గొన్నారు. చిన్నారి భార్గవిని ఆశీర్వదించారు. జెట్టిపాలెం-గోలి-పశర్లపాడు గ్రామాల ప్రజలు వంతెన కూలిపోవటం వల్ల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు వినతిపత్రం అందజేస్తారు. ఆర్అండ్‌బి అధికారులతో అంచనాలు తయారు చేయించి నిధులు విడుదలకు తగు చర్యలు తీసుకుంటారన్నారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, పల్నాడు జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉమామేశ్వర రెడ్డి ,మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కరరెడ్డి, సర్పంచ్ మున్నాచంద్రం, బంగారురెడ్డి అన్ని గ్రామాల నేతలు ఉన్నారు.

ప్రజా విశ్వాసాన్ని కోల్పోతున్న వైసీపీ

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: రోజురోజుకు తన ఉనికిని వైసీపీ కోల్పోతుందని ప్రజలు, కార్యకర్తలు, పార్టీ నాయకులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు పార్టీ నుండి వైదొలగడం అందుకు నిదర్శనమని పల్నాడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు సీనియర్ న్యాయవాది బత్తుల ఆదినారాయణ, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు బోక్కా సంగీత రావు ఆదివారం పత్రిక సమావేశంలో తెలిపారు. రాష్ట్ర ప్రజలను నమ్మించి నమ్మకపు మాటలు చెప్పి ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి అంటూ ప్రజల తలపై చేతుల పెట్టి నమ్మించి మోసగించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర అభివృద్ధి శూన్యం అని, ఒక అభివృద్ధి పథకం గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రవేశపెట్టలేదన్నారు. ఈ నిరంకుశ పరిపాలన నుండి విముక్తి పొందాలంటే మేధావుల అమూల్యమైన ఆలోచన విధానం సమాజానికి అవసరమని, వైఎస్ఆర్సిపిని అధికారం నుండి దించడమే సరైన మార్గమని తెలిపారు.

హోరాహోరీగా ఎడ్ల బండలాగు పోటీలు

విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 70వ వార్షిక కళ్యాణ మహోత్సవములు పురస్కరించుకుని జాతీయ స్థాయి ఒంగోలు జాతి పశు బలప్రదర్శన పోటీలను నిర్వహణ కమిటీ ఏర్పాటు చేశారు. నాలుగు పళ్ళు విభాగంలో జరిగే పోటీలకు 11 జతల ఎడ్లు వచ్చాయి. ఈపోటీలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విచ్చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం జరుగుతున్న నాలుగు పళ్ళు విభాగంలో ఎడ్ల బండ లాగు పోటీలను ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించి లాంఛనంగా పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో మొత్తం 12 జతల ఎడ్లు పాల్గొన్నాయి. హెూరాహెూరీగా సాగిన బండలాగు పోటీల్లో గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, కోప్పురావూరు గ్రామానికి చెందిన తోట శ్రీనివాసరావు ఎడ్ల జత 4801.3 అంగుళాల దూరం లాగి మొదటి స్థానం దక్కించుకున్నారు. గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, పెదపరిమికి చెందిన మోదుగుల రామిరెడ్డి ఎడ్ల జత 4759 అడుగుల దూరం లాగి రెండవ స్థానంలో నిలిచాయి. కడప జిల్లా, కేశవాపురం గ్రామానికి చెందిన శీలం జగన్మోహన్ రెడ్డి ఎడ్ల జత 4502.2 అంగుళాల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచింది. ప్రకాశం జిల్లా, యర్రగోండపాలెం మండలం, వై కొత్తపల్లి చెందిన కొవులూరి హుస్సేన్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట మండలం, విక్రుతి మాదనబోయిన పోతురాజు యాదవ్ ఎడ్ల జతలు 4500 అడుగులు దూరం లాగి నాలుగు, ఐదు స్థానాలను దక్కించుకున్నాయి. పల్నాడు జిల్లా, గురజాల లింగా అంజయ్య చౌదరి ఎడ్ల జత 4200 అడుగుల దూరం లాగి ఆరవ స్థానంలో నిలిచాయి. పల్నాడు జిల్లా, కోసూరు మండలం, బయ్యారం చెందిన కడియం మణికంఠ ఎడ్ల జత 4176.7 అంగుళాల దూరం లాగి ఏడవ స్థానం దక్కించుకున్నాయి.పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, పురుషోత్తమ పట్నం షేక్ అబ్దుల్ సత్తార్, ప్రకాశం జిల్లా, యర్రగోండపాలెం మండలం, గోళ్ళవిడిపి చెందిన పూనాటి శ్రీనివాసరెడ్డి ఎడ్ల జతలు ఎనిమిదవ స్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలం, కొణదన గ్రామానికి చెందిన డి.వెంకటేశ్వర్లు ఎడ్ల జత 4074.9 అంగుళాల దూరం లాగి తొమిదవ స్థానంలో నిలిచాయి. కారంపూడి మండలం, ఇనపరాజుపల్లి చెందిన ఆమనిగంటి సీతారామిరెడ్డి ఎడ్ల జత 3607.8 అంగుళాల దూరం లాగి పదవ స్థానం దక్కించుకున్నాయి. అనంతరం గెలుపొందిన ఎడ్ల యజమానులను దాతలు, నిర్వహణ కమిటీ సభ్యులు సన్మానించి, నగదు బహుమతులు అందజేశారు. ఈపోటీలకు గూడా శ్రీనివాసరావు, బండ్ల ప్రసాద్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో యార్డు ఛైర్మన్ గోపాల్, జడ్పీటిసి యల్లమంద, కటకం చినవెంకటయ్య, పరిసర గ్రామాల రైతు సోదరుడు విచ్చేసి పోటీలను తిలకించారు.

జాతీయ జనసేన సత్తెనపల్లి అసెంబ్లీ ఇన్‌ఛార్జ్‌గా గోదా వెంకట రమణ

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: జాతీయ జనసేన పార్టీ సత్తెనపల్లి అసెంబ్లీ ఇంఛార్జ్ గా గోదా వెంకట రమణను జాతీయ జనసేన పార్టీ ఆంధ్రప్రదేశ్ రీజియన్ కన్వీనర్ డా.గోదా రమేష్ కుమార్ నియమించారు. ఆదివారం సత్తెనపల్లిలో జరిగిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రమేష్ కుమార్, గోదా వెంకట రమణకు నియామకపు పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో జరగబోవు ఎన్నికలలో 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఏపార్టీతో పొత్తులేకుండా జాతీయ జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుతో పోటీచేస్తుందని అన్నారు. త్వరలో జాతీయ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె.పవన్ కళ్యాణ్ అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తారని తెలిపారు. జాతీయ జనసేన పార్టీ చేయబోయే కార్యక్రమాలను మాత్రమే ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. విద్య, వైద్యం ప్రజలందరికీ ఉచితంగా అందించాలని మ్యానిఫెస్టోలో పెట్టామని అన్నారు.

ప్రపంచ విప్లవోద్యమ చుక్కాని లెనిన్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ప్రపంచ విప్లవోద్యమ చుక్కాని వి.ఐ లెనిన్ అని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ చెప్పారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో వి.ఐ. లెనిన్ శత వర్ధంతిని నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుబ్బాయమ్మ మాట్లాడుతూ మార్క్స తదనంతరం విప్లవ కార్మికోద్యమం ప్రపంచానికి అందించిన గొప్ప మేధావి లెనిన్ వివరించారు. 20వ శతాబ్దంలో ప్రపంచ గమనాన్ని, కోటానుకోట్ల మానవ మెదళ్ళను కదిలించిన, అనంత జనసమూహాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చేసిన పేరు లెనిన్ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే అనేక దేశాలకి స్వాతంత్రం ప్రజలకు విముక్తి కలిగిందన్నారు. అసమానతలు లేని సోషలిస్టు సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని.. అమానుషమైన పెట్టుబడిదారీ దోపిడీకి విరుగుడు సోషలిజమేనని ఆయన ఆచరణలో రుజువు చేశారన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమాన్ని లెనిన్ గట్టిగా బలపరిచారని.. సామాజిక అణిచివేతలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆనాటి సామాజిక ఉద్యమాలని ఆయన ప్రత్యేకంగా గమనలోకి తీసుకున్నారని తెలిపారు. ఇంత దూర దృష్టి కలిగిన మహా నాయకుడు శత వర్ధంతిని జరుపుకోవడం మన అందరి బాధ్యతన్నారు. నేడు దేశంలో మతం పేరుతో మారణహోమాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి బీజేపీ దుశ్చర్యలను ఎదుర్కోవాలని పిలుపు నిచ్చారు. సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి బి లలితకుమారి, నాయకులు లావు వీరేంద్ర, కె శివకుమారి, వహీదా పాల్గొన్నారు.

వరికపూడి సెల పై మాట తప్పిన ముఖ్యమంత్రి : అఖిల పక్షం

విశాలాంధ్ర-వెల్దుర్తి: వరికపూడి సెల పై మాట తప్పం మడం తిప్పం అంటూనే పల్నాటి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరచిపోయారని మాచర్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో వరికపూడి ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ దేశం నేత నారా చంద్రబాబు నాయుడు వరికిపూడిసెల ప్రాజెక్టుకు రూ.340 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలవడం జరిగింది అన్నారు. ప్రజలు వైసీపీని గెలిపించుకొని పెద్ద తప్పిదం చేశారని, జగన్మోహన్ రెడ్డి ప్రజలను అన్ని విధాల మోసం చేశారని అన్నారు. మాచర్ల టిడిపి ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు సారవంతమైన భూములను కోల్పోవడమే కాకుండా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఈ ప్రాంత వాసులు వేలమంది అసువులు బాసారని, ఆనాడే ఈ ప్రాంత ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని అన్నారు. నాలుగు సార్లు గెలిపించుకున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోకుండా తన కుటుంబ అభివృద్ధి కోసమే పదవిని ఉపయోగించుకున్నారన్నారు. వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రజలకు వాగ్దానం చేసి మాట తప్పారని ఎద్దేవా చేశారు. తన పదవిని అడ్డం పెట్టుకొని అక్రమంగా సంపాదించిన ఆస్తులతో ఇటువంటి ప్రాజెక్టులు రెండు నిర్మించవచ్చని తీవ్రంగా దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికలలో ప్రజలు వైసీపీకి గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. మాచర్ల సిపిఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ పార్టీ వరికపూడిసెల ఎత్తిపోతల సాధన కోసం గత 20 సంవత్సరాల క్రితమే పాదయాత్రలు కూడా చేపట్టడం జరిగిందని, ఈ ప్రాజెక్టు సాధన కోసం, ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం సిపిఐ ఎప్పుడు కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ ప్రాంత రైతుల దుస్థితిని పట్టించుకోని ప్రభుత్వాలు త్వరిత గతిన ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎర్రగొండ పాలెం టీడీపీ ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు ప్రాజెక్టుపై ప్రసంగించారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు కుర్రి శివారెడ్డి, ఎస్సీ నాయకుడు కుమార్, రాజబోయిన మధు, నర్రా గురవారెడ్డి, జనసేన, సీపీఎం, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలోని గోపు శ్రీరాములు, కాకాని నాగేంద్రం, శ్రీనివాసరావుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సహకారంతో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారిచే ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం గ్రామంలోని శివాలయంలో నిర్వహించినట్లు నిర్వాహకులు కాకాని అంజిబాబు తెలిపారు. ఈవైద్య శిబిరమునకు 230 మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా 52 మందికి ఉచితంగా శుక్లం ఆపరేషన్లు చేయుటకు డాక్టర్లు నిర్ధారించారని, వీరికి శంకర కంటి ఆశుపత్రిలో ఉచితంగా ఐటిల్ అమర్చి ఆపరేషన్ చేస్తారని తెలిపారు. అర్హులైన రోగులకు రవాణా, మందులు, భోజన వసతి ఉచితంగా ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని రుతుజ, నీత, యోగేష్, గంగాదర్, గ్రామస్తులు బొల్లా బ్రహ్మానందం, సంద్రపాటి చలపతిరావు, బోయపాటి రామాంజనేయులు, పారా చౌదరి, సురాభతుని మల్లేశ్వరరావు, బోయపాటి శ్రీను, చలపతిరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సోషలిస్టు రాజ్య స్థాపకుడు లెనిన్

విశాలాంధ్ర-నరసరావుపేట : మొట్టమొదటి సోషలిస్టు రాజ్య నిర్మాత వీఐ లెనిన్ 100వ వర్ధంతిని నరసరావుపేట సీపీఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ జార్ చక్రవర్తికి వ్యతిరేకంగా పోరాడి సోషలిస్ట్ రాజ్యాన్ని స్థాపించిన వ్యక్తి లెనిన్ మహాశయుడు అని అన్నారు. ప్రపంచంలో జరుగుతున్నటువంటి అనేక పరిణామాల్ని నిశితంగా గమనించి సామ్రాజ్యవాదుల కబంధహస్తాల నుంచి అనేక దేశాలకు స్వతంత్రాన్ని సాధించడంలో ఎర్రసైన్యం ఎంతగానో దోహదపడిందని చెప్పారు. ఒక దేశాన్ని మరొక దేశం ఒక మనిషిని మరొక మనిషి దోచుకునే విధానానికి వ్యతిరేకంగా ప్రజలందరినీ ఐక్యం చేసినటువంటి మహానుభావుడు లెనిన్ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే అనేక దేశాలకి స్వాతంత్రం ప్రజలకు విముక్తి కలిగిందని వారన్నారు. రైతులు, కార్మికులు, పేద, బడుగు బలహీన వర్గాలు ఒక్కతాటిపైకి వచ్చి సమసమాజ స్థాపన కోసం సోషలిస్ట్ వ్యవస్థ కోసం పాటుపడాలని, సామాజిక న్యాయం కోసం కమ్యూనిస్టు పార్టీలు చేసే పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అప్పుడే నిజమైన లెనిన్ ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, నాయకులు ఉప్పలపాటి రంగయ్య, దాసరి వరహాలు, ఎస్‌కే చిన్న జాను సైదా, వెంకటేశ్వరరావు, గౌస్, వెంకటేశ్వర్లు, గోపి, హర్ష పాల్గొన్నారు.

అన్నవరంలో కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో అన్నవరం గ్రామంలో ఆదివారం నవ్యాంధ్ర ప్రదేశ్ తొలి శాసనసభ స్పీకర్, మాజీ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథులుగా హాజరైన టీడీపీ సత్తెనపల్లి నియోజకవర్గం నాయకులు, డాక్టర్ కోడెల శివప్రసాదరావు తనయుడు డాక్టర్ కోడెల శివరామ్, నరసరావుపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడెల శివప్రసాదరావు ఏ పదవిని చేపట్టిన ఆ పదవికి వన్నె తెచ్చేవారని అన్నారు. నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాలలో ఆయన చేసిన అభివృద్ధి పనులు మరువలేనివని కొనియాడారు. కోటప్పకొండను ఎంతో అభివృద్ధి చేసి చరిత్రలో నిలిచి పోయే విధంగా తీర్చిదిద్దారని అన్నారు. కోడెల ముక్కుసూటిగా వ్యవహరించే నిజాయితీ కలిగిన వ్యక్తి అని అన్నారు. అందుకే ఆయనను అభిమానులు పల్నాటి పులి అని అంటారని అన్నారు. అభివృద్ధి ప్రదాత కోడెల అని అన్నారు. వైసిపి ప్రభుత్వ దురాగతాలకు బలైన కోడెల అభిమానులు, నాయకులు, కార్యకర్తలు గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచి పోతున్నారని అన్నారు. కోడెల స్ఫూర్తి, ఆశయాలతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపిని ఓడించి టిడిపిని గెలిపించి చంద్రబాబునాయుడ్ని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, కడియాల లలిత్ సాగర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ (రాము), టిడిపి సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

భూ సేకరణలో క్విడ్ ప్రోకో జగరకుండా చూడాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సత్తెనపల్లిలో మురుగునీటి శుద్ధి ప్లాంట్ కోసం జరిగిన భూసేకరణలో రాజకీయ నాయకుల పత్తిడులు, ప్రలోభాలు, ప్రజాధనం దుర్వినియోగం క్విడ్ ప్రోకో జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని జై భీమ్ రావ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ సూచించారు. ఆదివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడారు. ప్లాంట్ ఏర్పాటు కోసం పట్టణంలో 30 వ వార్డులో సర్వే నెంబర్ 77-2లో 24 సెంట్లు, 85-3 లో 2.24 ఎకరాలు, 87-బీ2 లో 1.52 ఎకరాలు మొత్తం నాలుగెకరాలు కొనుగోలు చేయాలని పురపాలక అధికారులు ఆలోచన చేశారన్నారు. వ్యవసాయ భూమి విలువ చూస్తే అక్కడ ఎకరం రూ.26 లక్షలు ఉండగా అదే నివాస గృహాల నిర్మాణపరంగా చూస్తే ఎకరా రూ.46 లక్షలు చొప్పున ఉందన్నారు. అయితే అధికార పార్టీ నాయకుడు ఏకంగా ఎకరాకు రూ.2.22 కోట్లు చొప్పున మార్కెట్ విలువ పెంచిచ్చి నాలుగెకరాలు రూ.8.88 కోట్లు కు కొనుగోలు చేసేందుకు గతేడాది కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయించారని ఆయన ఆరోపించారు. ఆ భూములకు కావాలని మార్కెట్ విలు వలు పెంచి క్విడ్ ప్రోకో ద్వారా అధికార పార్టీ నాయకుడు లబ్ధిపొందాలని చూస్తున్నా రని చెప్పారు. పై వాస్తవాలు బయటకు రావాలంటే సిట్టింగ్ జడ్జి, లోకాయుక్త అధికారులచే న్యాయ విచారణ జరిపి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

పంజాబీ దాబాల్లో దర్శనమిస్తున్న చెత్త డబ్బాలు

విశాలాంధ్ర-రాజుపాలెం : స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చేపడుతున్న తడి చెత్త, పొడి చెత్త, సేకరణలో భాగంగా ప్రతి మండలంలో, మండల పరిధిలోని ఆయా గ్రామలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెండు ప్లాస్టిక్ డబ్బాలను అందచేసింది. మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త సేకరణ డబ్బాలు పంజాబీ దాబాల్లోనూ, ఫ్యామిలీ రెస్టారెంట్లను దర్శనమిస్తున్నాయి. భోజనానికి వెళ్లిన ప్రజలు చెత్త డబ్బాలను అధికారులు అమ్ముకున్నారా ఆరువుకి ఇచ్చారా అంటూ హాస్యలాడుకుంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి రాజుపాలెం గ్రామంలో స్వేచ్ఛ సర్వేక్షణలో ఎన్ని ప్లాస్టిక్ డబ్బాలు వచ్చాయో అవి ఇంకా ఎక్కడెక్కడ ఉన్నాయో లెక్క తేల్చి మండల కేంద్రమైన రాజుపాలెంలో చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు పెనుమాక శ్రీ వైష్ణవి మహా దివ్య క్షేత్రంలో యాగశాల ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పెనుమాకలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వైష్ణవ మహా దివ్య క్షేత్రంలో శ్రీ వైష్ణవ మహా దివ్య క్షేత్ర సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ వైష్ణవ మహా దివ్య క్షేత్ర సేవా సంఘం ప్రధాన కార్యదర్శి దూపు గుంట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ అయోధ్యలో సోమవారం శ్రీ బాల రామ చంద్ర స్వామి వారి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం జరగనున్న సందర్భంగా తమ దివ్య క్షేత్రంలో నూతనంగా నిర్మించిన యాగశాలను శాస్త్రోక్తంగా ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీ రంగాచార్యులు మాట్లాడుతూ 2025, ఏప్రిల్ 23వ తేదీ చైత్ర పౌర్ణమి నుంచి ఏడాది పాటు లక్ష మంది భక్తులతో విజయవాడ నగరంలో అఖండ హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ వైష్ణవి మహా దివ్య క్షేత్రం సేవా సంఘం అధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు, సలహాదారుడు గార్లపాటి లీలా మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

41వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక సురేష్ మహల్ రోడ్ లోని సమ్మె శిబిరం ఆదివారానికి 41వ రోజు చేరింది. ఈ సమ్మెలో భాగంగా జల దీక్ష చేశారు. కార్యక్రమాన్ని వినుకొండ మండలంలోని విఠమరాజు పల్లి గ్రామంలోని చెరువులో కార్యక్రమాన్ని నిర్వహించి నినాదాలు చేశారు జగన్ మమ్మల్ని నిండా ముంచేశారు అని చెరువులో దిగి దండం పెడుతూ నినాదాలు చేశారు 41 రోజులు గడిచిన ఇంతవరకు చెల్లించని ప్రభుత్వ వైఖరిని తప్పు పట్టారు జిల్లా అంగనవాడి ట్రెజరర్ ప్రసన్న మాట్లా డుతూ మా 22 సంవత్సరాలు సర్వీసులో ఇంత నిరంకుశమైన వైఖరి కలిగి ఉన్న ప్రభుత్వాన్ని మేము చూడలేదన్నారు ఏ ప్రభుత్వం అయినా ఒక వారం పని రోజులు రోడ్ల మీద ఉంటేనే అమ్మో అనుకుంటారు అలాంటిది 41 రోజులు చేసిన ఆమరణ నిరాహార దీక్షలు చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం ఇలాంటి వైఖరి ఏ ప్రభుత్వం లోనూ చూడలేదు అన్నారు కార్యక్రమంలో డి బీబిలు ఎన్ కృష్ణకుమారి నిర్మల హరిత శ్రీదేవి నగరాజకుమారి హాజరై వారి నిరసనలు వెల్లిబుచ్చారు.

23న ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో నెట్‌బాల్, బాల్ బ్యాట్మెంటన్ పోటీలు

విశాలాంధ్ర-ఈపూరు: మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో పురుషుల విభాగంలో నెట్ బాల్, బాల్ బ్యాట్మెంటన్ పోటీలను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల పోటీలను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు ఆదివారం తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల జట్లు పాల్గొంటారని పోటీల అనంతరం విశ్వవిద్యాలయ జట్లు ఎంపిక జరుగుతుందని ఈనెల 23వ తేదీన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ గ్రౌండ్ నందు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనదలచిన జట్లు విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల గ్రౌండ్ నందు రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఈ పోటీల్లో సుమారు 15 జట్లు పాల్గొనవచ్చని అన్నారు.

వాసవి సేవాసమితి సిల్వర్ జూబ్లీ వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ : నరసరావుపేట వాసవి సేవాసమితి సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా సేవ రత్న పురస్కార ప్రదానోత్సవం ఆదివారం వినుకొండకు చెందిన మోటమర్రి నరసింహారావు వాసవీ సేవా సమితి సిల్వర్ జూబ్లీ జిల్లా కమిటీ చైర్మన్ యిమ్మడిశెట్టి గోవర్ధనరావు కోశాధికారి ఐ విల్ రామకృష్ణారావు వినుకొండకు మోటమర్రి నరసింహారావు గృహానికి విచ్చేసి వారిని ఘనంగా సన్మానించి పురస్కారాన్ని అందజేశారు. చైర్మన్ యిమ్మడిశెట్టి గోవర్ధనరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సేవా కార్య క్రమాల్లో 25 సంవత్సరాలుగా నిమగ్నమైన సేవా తత్పరులకు 52 మందికి సేవారత్న పురస్కారాన్ని అందించడం జరిగిదన్నారు. కార్యక్రమంలో పురస్కార గ్రహీత మోటమర్రి నరసింహారావు, వినుకొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు చెలంకూరి కోటేశ్వరరావు, విశ్వహిందూ పరిషత్ విను కొండ అధ్యక్షులు గజవల్లి నాగ పవన్ కుమార్, కాకుమాను కోటేశ్వరరావు, వినుకొండ రెడ్ క్రాస్ చైర్మన్ బెల్లంకొండ ప్రసాద్, కూకుట్ల సుధీర్, పొత్తూరి రాము తదితరులు పాల్గొని మోటమర్రి నరసింహారావు ని అభినందించారు.

అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట

విశాలాంధ్ర-వినుకొండ : అయోధ్యలో 22న తారీకు బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఆదివారం వినుకొండ విశ్వహిందూ పరిషత్, శంకర సత్సంగం, చిన్న జీయర్ స్వామి ఆశ్రమం, శంకరమఠం, పోలేరమ్మ గుడి వీరమ్మ గుడి రంగనాయక స్వామి గుడి దేవస్థానం గుండ్ల కమిటీల వారు పాల్గొని శ్రీ పుట్టాబత్తుని ఆంజనేయస్వామి దేవస్థానం వద్దనుండి నగరంలోని నాలుగు వీధుల గుండా రామనామ సంకీర్తన చేయటం జరిగినది ఈ కార్యక్రమంలో 500 మంది భక్తులు పాల్గొన్నారు. ప్రదర్శనలో రామ నామంతో పాటు చిన్నపిల్లల కోలాటాలు మహిళా కోలాటాలు రేపు జరుగు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమమును భారీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం శ్రీ పుట్ట భక్తుని ఆంజనేయ స్వామి దేవస్థానం దగ్గర ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో నగరంలో ఉన్న సత్సంగ ప్రముఖులు వీహెచ్‌పీ ప్రముఖులు దేవాలయ కమిటీ వారు పాల్గొన్నారు. పుట్టా బత్తుని ఆంజనేయ స్వామి దేవస్థాన అధ్యక్షులు సనిశెట్టి. అప్పారావు, గుడిపాటి. బాలరావు, కన్నెగండ్ల. అనంత కోటేశ్వరరావు, ప్రదర్శనలో పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం ఇంటికివెళ్ళితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-పెదకూరపాడు : వైసీపీ ప్రభుత్వం ఇంటికి వెళ్ళితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఐదేళ్లలో ఆదాయం పెరగలేదు, ఉద్యోగాలు రాలేదు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక బాదుడే బాదుడు. సంక్రాంతి కానుక, క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా ఏమయ్యాయని ప్రశ్నించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు నాణ్యమైన మద్యం సరఫరా చేశామని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం వచ్చిందిని శ్రీధర్ అన్నారు. ఆదివారం ముఖ్య నేతలతో శ్రీధర్ మాట్లాడుతూ జగన్ మందుబాబులను కూడా మోసం చేశారన్నారు. ఈ ప్రభుత్వంలో ఆర్టీసీ ఛార్జీలు, కరెంట్ ఛార్జీలు పెంచారని అన్నారు. చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు వసంతరావు, మల్లాది విష్ణు, షేక్ జాను, అర్తిమల్ల రమేష్, అప్పారావు, నందిగామ ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

మన్నవ వారిచే అయోధ్యరాముని స్పర్శ, వితరణ

విశాలాంధ్ర-గుంటూరు : మన్నవ ఆవుల సంఘం వారు పొన్నూరు మండలంలోని 5 వేల మంది రైతుల వద్ద నుంచి సేకరించిన ధాన్యంతో అయోధ్యరాముని అక్షయల స్పర్శ, వితరణ కార్యక్రమం బ్రాడీపేటలోని ఓంకార క్షేత్రంలో పొన్నూరు మండలం నుంచి వచ్చిన బృందాల కొలాట, భజనలతో ఘనంగా జరిగింది. కార్యక్రమ నిర్వహకులు డాక్టర్ మన్నవ రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ గుంటూరులో అయోధ్యరాముని అక్షింతలు అందనివారికి అందించే ఈ కార్యక్రమాన్ని రామ భక్తుడిగా మన్నవ, పొన్నూరు మండల ప్రజల సహకారంతో నిర్వహించామని తెలిపారు. ఏటీ అగ్రహారం, అగతవరప్పాడు, ఇన్నర్ రింగు రోడ్డు, సంగడి గుంట, ఐపీడీ కాలనీ, సాయి బాబా కాలనీ, బ్రాడీపేట వాసులు తమ ప్రాంతాల్లో పంపిణీ కోసం అక్షింతలు స్వీకరించారు. కార్యక్రమంలో మన్నవ రాధాకృష్ణమూర్తి, ఆడిటర్ శ్రీనివాస శర్మ, ఆవుల సంఘం చల పతిరావు, అడ్వకేట్ సోడేకర్, ఓంకార క్షేత్రం నారాయణ మూర్తి, మందపాటి రామ చంద్రరావు, పాల్గొన్నారు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 60 / 2017 in O.S. No.192 / 2013
బిట్వీన్ :
1)ముక్కెన నాగేశ్వరరావు(డైడ్) & వగైరాలు ...డి.హెచ్.ఆర్
మరియు
గోనుగుంట్ల కోటమ్మ & వగైరాలు ...జె.డి.ఆర్స్
ఈ దిగువ షెడ్యూలు దాఖలా జె.డి.ఆర్ తాలూకు స్థిరాస్తిని పై కోర్టువారు తమ కోర్టు యందు ది.22-02-2024వ తేదిన ఉ॥గం॥10-30ని॥లకు లగాయతు బహిరంగంగా వేలంవేయుదురు. కావున పాట దారులు వేలం పాటలో పాల్గొనవచ్చును.
షెడ్యూలు: గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, గురజాల సబ్.రిజిష్టరు వారి యిలాకా, కారంపూడి(మం), కారంపూడి గ్రామము నందు డి.నెం.551/ఎ న రెండుపూర్ణస్లు రేకుల షెడ్డు ఇల్లు పొడవు-38 అడుగులు, వెడల్పు - 30 అడుగులు వెరశి - 126 చ.గజముల ఇంటికి హద్దులు. తూర్పు:డి. కొండలు, ప్లాట్ నెం.1000, దక్షిణం: ఐక్కా సాంబయ్య, ప్లాట్ నెం.95, పడమర: బజారు, ఉత్తరం: ప్లాట్‌నెం.95, కరెంటు రామారావు ఇల్లు.
డి.హెచ్.ఆర్. విలువ: రూ. 1,00,000/-
అమీనా విలువ : రూ. 15,00,000/-
వేలం తేది: 22-02-2024
ఫర్దర్ హియరింగ్ :29-02-2024.
నోట్: ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు.
కె.వి. నాగార్జున
డి. హెచ్.ఆర్ తరపు న్యాయవాది, గురజాల
సెల్ : 9966109194

వేలం ప్రకటన
మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 94/2019 in O.S. No. 293 / 2013
బిట్వీన్ :
చింతల శేషమ్మ, D/o. రత్తయ్య, పిడుగురాళ్ళ ...డి.హెచ్.ఆర్
మరియు
సింగంశెట్టి నాగేశ్వరరావు,
S/o. శింగరమ్మ, పిడుగురాళ్ళ. ... జె.డి.ఆర్
పై నెంబరు అమలులో ఈ దిగువ షెడ్యూలు దాఖల ఆస్తిని పై కోర్టు వారిచే ది.30-01-2024న ఉ॥గం॥10:30ని॥లకు వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొనదలచిన వారు పై కోర్టువారి ఎదుట పైన తెలిపిన సమయమునకు హాజరై వేలంలో పాల్గొన కోరుచున్నాము.
షెడ్యూలు: పల్నాడు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు, పిడుగురాళ్ళ టౌను, మరియు నగర పంచాయితీ ఆర్.సి.సి. కప్పుగల నివాస గృహము, డోర్.నెం.8-338/1 విస్తీర్ణము య.0-1 1/4 సెంట్లుకు హద్దులు. తూర్పు:గర్రె అన్నపూర్ణమ్మ గృహము, దక్షిణం: బజారు, రోడ్డు, పడమర: అట్ల వెంకటేశ్వర్లు గృహము, ఉత్తరం: పులిబండ్ల నాగరాజు గృహము.
డి.హెచ్.ఆర్. విలువ: 5,00,000/-
అమీన విలువ : 7,00,000/-
ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు
వేలం వాయిదా : 30-01-2024
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
డి.ఎ. చంద్రశేఖర రావు, B.A., LL.B.,
డి. హెచ్.ఆర్ తరపు న్యాయవాది, పిడుగురాళ్ళ

మహారాజశ్రీ గురజాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 44/2018 in O.S. No.36 / 2011
బిట్వీన్ :
1)బుక్కిశెట్టి సుబ్బమ్మ(డైడ్), 2) చొడిశెట్టి పేరమ్మ & 4 వగైరాలు ...డి.హెచ్.ఆర్స్
మరియు
పేరుపోగు కోటయ్య, S/o. ఏసోబు ...జె.డి.ఆర్
టు:
ఈ దిగువ షెడ్యూలు దాఖలా జె.డి.ఆర్ తాలూకు స్థిరాస్తిని పై కోర్టువారు తమ కోర్టు యందు ది.12-02-2024 వ తేదిన ఉ॥గం॥10-30ని॥లకు బహిరంగంగా వేలంవేయుదురు. కావున పాట దారులు పాటలో పాల్గొనవచ్చును.
షెడ్యూలు: గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా, గురజాల సబ్.రిజిష్టరు వారి యిలాకా, గురజాల(మం), గంగవరం గ్రామము నందు సర్వే నెంబరు 1915/1న య.2-21సెంట్లు మెట్ట భూమికి హద్దులు. తూర్పు: కోమటి. వెంకటేశ్వర్లు భూమి, దక్షిణం: సీతారామ స్వామివారి మాన్యం, పడమర: చవిడిశెట్టి రమణమ్మ & చవిడిశెట్టి సైదులు వగైరాల భూమి, ఉత్తరం: వెంకటరమణ బాయిల్ మిల్లు.
డి. హెచ్.ఆర్. విలువ: రూ. 1,00,000/-
అమీనా విలువ : రూ. 11,00,000/-
వేలం తేది: 12-02-2024
ఫర్దర్ హియరింగ్ :19-02-2024.
ముఖ్య గమనిక: ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు.
కె.వి. నాగార్జున
డి. హెచ్.ఆర్ తరపు న్యాయవాది, గురజాల
సెల్:9966109194

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
క్రెడిటార్ ఐ.పి. నెం. 63 / 2022
బిట్వీన్ :
కావూరి వేంకట రామయ్య ...పిటిషనర్
VS
మంటి పార్వతి మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్
టు:
మంటి విజయలక్ష్మి,తండ్రి బ్రహ్మయ్య,R/o. పాత అంబాపురం గ్రామం, గురజాల మండలం, పల్నాడు జిల్లా.
పై నెంబరు కేసును పిటిషనర్ దాఖలు చేసి యున్నాడు. సదరు పిటిషన్‌కు సంబంధించి నోటీసులు శ్రీ ముఖులు ఎన్నిసార్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొని యుండలేదు. కావున పైన తెలిపిన కేసులో మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టు వారు ది.06.02.2024 వ తేదీన వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉ॥గం॥10.30ని॥లకు మీరు గాని మరియు వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యడల సదరు కేసును మీకు పరోక్షంగా తీర్మానించబడును.
వాయిదా తేదీ: 06.02.2024.
శ్రీ కోట శ్రీనివాసరావు,
పిటీషనర్ తరపు న్యాయవాది, గురజాల
సెల్ : 98664 69668